నకిలీ విత్తనాలు అమ్మకుండా
చర్యలు తీసుకోవాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మే 26 : జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు తీసు కోవాలని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి టాక్స్‌ఫోర్స్ కమిటీలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కా న్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లా డా రు. వర్షాకాలం ప్రారం భ ము వ్తున్నందున రైతులు వి త్తనాలు నాటేందుకు సమాయత్తం అవుతుంటారని, పొరపాటున నకిలీ విత్తనాలు కొను గోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు, ప్యాకింగ్ చేయని, లేబుల్ లేని విత్తనాలు అమ్మడానికి వీలు లే దని హెచ్చరించారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లా లోని అన్ని విత్తనాలు విక్ర యిం చే డీలర్ షాపులను తనిఖీ చేసి నకలీ విత్తనాలుంటే కేసు నమోదు చేసి కఠిన మైన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. హ్యాషన్ హాస్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికా రులతోఏర్పాటు చేసిన జిల్లా స్థాయి, మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలు డీలర్ షాపులను తనిఖీ చేసి సీడ్ ప్యాకెట్‌లను తనిఖీ చేయాలని ఆదేశించారు. లైసె న్స్ కలి గిన డీలర్లు మాత్రమే విత్తనాలు అమ్మాలని ఇతరు విత్తనాలు అమ్మడానికి వీలు లేదని పేర్కొన్నా రు. లైసెన్స్‌లు లేని వారు విత్తనాలు అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా సీడ్ యాక్టు 1966, సీడ్ కంట్రో ల్ ఆర్డర్ 1983, ఈసీ యాక్టు 1986 కేసులు నమో దు చేయాలని ఆదేశించారు. రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా నకిలీ విత్తనాలపై అవగా హన కల్పిం చ్ఞమే కాకుండా రైతులకు పంట మార్పి డిపై అవగాహన కల్పించాలని సూచించారు.

రైతులను ప్రోత్సహించాలి

వనపర్తి జిల్లాలో వంటనూనెల పంట సాగును మ రింత ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నేషనల్ మి షన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ 2024-25 నుంచి 20 30-2031 సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తినదగిన నూనెలపై జాతీయ మిషన్ ద్వారా వేరుశనగ సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రభుత్వం రైతులకు ఎక రాలకు రూ.8వేల నుంచి రూ.12వేల వరకు సబ్సిడీ ఇచ్చిన ప్రోత్సహిస్తుందన్నారు. దీనిని జిల్లాలోని అత్య ధిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఇందు కోసం జిల్లాలో ఎఫ్ఐవో (రైతు ఉత్పత్తి సంస్థల) సహకారంతో వ్యాల్యూ చైన్ క్లస్టర్, బ్లాక్ లెవెల్ డెమోన్‌స్ట్రే షన్‌లను ఏర్పాటు చేసి లక్ష్యం మేరకు రైతు లు వేరు శనగ సాగు చేసే విధంగా ప్రణా ళికలు చేయాలని వ్యవ సాయ అధికారులకు సూచించారు. రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వేరుశనగ పంటసాగుపై ప్రోత్సహించాలని సూచించారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్ట రే ట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంక ట్ స్వార్, ఆర్డీవో సుబ్రమణ్యం, పీడీ ఆర్డీవో ఉమాదేవితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీక రించారు. ప్రజావా ణి లో మొత్తం 55 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ చెప్పా రు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిం డ్ నా యక్, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, ఏడీఏ చంద్రశేఖర్, మున్నా, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్ రె డ్డి, ఎల్‌డీఎం, రైతు ఉత్పత్తి సంస్థల ప్రతిని ధు లు, సీఐ లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, వ్యవసాయా ధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

వనపర్తి టౌన్/మదనాపురం, మే 26 : రైస్‌మిల్ల ర్లకు తరలించే ధాన్యంలో తూకంలో లారీకి 20 నుంచి 50 బ్యాగులు తరుగు తీసి రైతులకు నష్టం కలి గి స్తు న్నారని వనపర్తి రైతులు కలెక్టర్ ఆదర్శ్ సుర భి సోమవారం విని తిపత్రం అందజేశారు. రాజనగరా నికి చెందిన పీఏసీసీఎ స్ సంబం ధించిన రైతులు కలెక్టర్‌కు వినతిప త్రాన్ని అందజేసి మిల్లర్లపై చర్యలు తీ సుకోవాలని కోరారు. అదేవి ధ్ఞంగా మ దనాపురం మండలం ఎర్రగట్టు నుంచి అజ్జకోలు వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఆర్టీఐ ఫోరం మండలాధ్య క్ష ము అశో క్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు వినతి పత్రాన్ని అంద జే్ఞారు. అధికారులు చొరవ చూపి ప్రజలను దృష్టిలో పెట్టు కొని ఎర్రగట్టు నుంచి అజ్జకోలు గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్య క్ష ము కురు మూర్తి యాదవ్, విజయ్‌కుమా ర్, మాజీ కౌన్సిలర్ అలి ము గోపాల్, ఆయా పార్టీ ల నాయకులు కరుణాకర్, సత్తికోండ, బాలస్వా మి, వెంకటేశ్, నాగన్న, రైతులు మన్నెం, తిరుపత య్య, రామస్వామి, కుర్వ విష్ణు, షేక్, అశోక్, మొగిలి, హరీశ్ ఉన్నారు.

ఉపాధి అవకాశాలు పెరుగుతాయి

● కలెక్టర్ సంతోష్

సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, మే, 26 : లైసెన్స్ సర్వేయర్లతో భూవివా దాలు పరి ష్కారం కావడంతోపాటు, గ్రామీణ ప్రాం తాల్లో ఉపాధి అవకాశాలు పెరు గతాయని కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైసె న్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ హాజ రై మాట్లాడారు. భూ సంబం ధి త సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా భూభారతి, భూమిహక్కుల చట్టం 2025 ను అమలులోకి తీసుక వచ్చినట్లు పేర్కొన్నారు. భూమి యజమాను లై నా రైతులకు మెరు గై న సేవలను అందిం చే ప్రణా ళి కలో భాగంగా లైసెన్స్ పొందిన సర్వేయర్లను అందుబాటులోకి తీసు కొచ్చినట్లు తెలిపారు. జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లకు సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ద్వారా మే 26 నుంచి 50రో జులపాటు 281మంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ ముగిసిన తర్వాత పరీక్ష ఉంటుందని అందులో ఉతీర్ణులైనా వారికి లైసెన్స్‌డ్ సర్వే యర్ సర్టి ఫి ట్లు జారీ చేస్తుందన్నారు.

ప్రజావాణికి 48 ఫిర్యాదులు..

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఫి ర్యాదుల్లో ఎక్కువ భాగం భూసం ఖ్ధ మైనా సమస్యలతో పాటు పింఛన్, ఇం దిరమ్మ ఇండ్ల సమస్యలు వచ్చాయని చెప్పారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యా దులను ఆయా శాఖల అధికారులకు పంపుతామని వాటిని ఆయా శాఖల అధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలిం చి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు పాల్గొన్నారు.

వసతి గృహాలు మంజూరు చేయాలి

అయిజ, మే 26 : అయిజ పట్ట ణంలో కళాశాలల విద్యార్థులకు వసతి గృహాలను మంజూరు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డి నేటర్ కుర్వ పల్లయ్య కలెక్టర్ సంతో ష్‌ను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా కలె క్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అయిజ పట్టణంలో ప్రభుత్వ జూని యర్ కళాశాలతోపాటు ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో దాదాపు వెయ్యి మందికి పై విద్యాభ్యాసం చేస్తున్నారని, అయిజ పట్టణం సమీప మండలాలు మల్దకల్, గట్టు, వడ్డేపల్లి, రాజోళి, ఇటిక్యాల మండలాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులు అయిజలో విద్యా భ్యాసం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలు, ఆర్టీసీ బ స్సుల సౌకర్యం లేక పోవడం ప్రైవేట్ వాహనాల్లో వచ్చి విద్యా భ్యాసం చేయాల్సిన పరిస్థితి ఉందని వివరించారు. ఎస్సీ, బీసీ కళాశాలల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచే వసతి గృహాలను ఏర్పా టు చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. కార్య క్రమంలో నాయకు లు శ్రీనివాసులు, రమేశ్, మహేశ్, నరేశ్ పాల్గొన్నారు.

ధాన్యం తరలింపును
వేగవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గోపా మౌట, మే 26 : ధా న్యం కొను గోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ వెంక ట్ స్వార్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, గోదాను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉ న్న వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలని సంబంధిత ఏపీఎం, కేంద్రం ఇన్‌చార్జీలను ఆదేశించారు. రైతుల ను ఇబ్బందులకు గురి చేస్తే సెంటర్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆయన మండల కేంద్రం లోని గోదా ము ను తనిఖీ చేసి వరి ధాన్యాన్ని నిల్వ చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చే యాలని సూచించారు. గోదాములో ధాన్యం నిల్వకు అనుకూల మై న వాతావరణం, పటిష్ట మైన భద్రతా చర్యలు ఉండేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంసీఎస్ జగన్ మోహన్ ఉన్నారు.

ఫిర్యాదులపై
పారదర్శకంగా ఉండాలి

గద్వాల అర్బన్, మే 26: స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యా దులపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తేనే శాం తి భద్రతలు పరిర క్షి చడం సాధ్యమవుతుందని ఎస్పీ తోట శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ప్రజావా ణి సందర్భంగా పోలీస్ కార్యాలయంలో ఆయన బాధి తుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. గొడవలకు సంబం ధి ంచి ఆరు ఫిర్యాదులు, భూ వివాదాలకు సం బం ధి ంచి ఐదు, కుటుంబ తగాదాలు ఒకటి, పందుల తో పంట పొలాలు నాశనమ వ్తున్నాయని ఒకటి, ఇ తర అంశాలకు సంబంధించి మూడు ఫిర్యాదులు అం దాయి. ఫిర్యాదులను పరిశీలించిన ఆయన సంబం ధిత అధికారులను విచారణ చేయాలని ఆదేశించారు.

దరఖాస్తుల ఆహ్వానం

గట్టు, మే 26: కస్తుర్బాలో ఆరోతరగతిలో ప్రవేశా నికి దర ఖ్ స్తు చేసుకోవాలని ఎస్‌వో గుంటి గోపిలత సోమవారం ప్రక టనలో కోరారు. బడి మధ్యలో మా ని వే్ిన బాల బాలికలు దర ఖ్ స్తు చేసుకోవడానికి అ ర్హులన్నారు. దరఖాస్తు తోపాటు కుల, ఆదాయ ధ్రువీ కరణ పత్రాలు, బోనఫైడ్, రికార్డుషీట్, తల్లిదండ్రులు చని పోయి ట్లయితే వారి మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డ్‌లు జతపర్చాలన్నారు. ఈ అవకాశాన్ని బా లికల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఉపాధ్యాయుల పోస్టులకు..

గద్వాల టౌన్, మే 26: జిల్లాలోని సాంఘిక సంక్షే మ పాఠశాలలో ఖాళీగా ఉన్న తాత్కాలిక ఉపాధ్యా యుల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దర ఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి రామాం జనేయులు సోమవారం ప్రకటనలో తెలిపా రు. బీఈడీ, టీఈటీ పాసైన వారు పోస్టులకు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 29వ తేదీ ఎర్ర వల్లిలోని గురుకుల పాఠశాలలో నిర్వహించే డెమోకు హాజరు కావాలని సూచించారు.

షెడ్డును ఏర్పాటు చేయాలి

గద్వాల అర్బన్, మే 26: కలెక్టర్ కార్యాలయంలో వాహనాల పార్కిం గ్ కోసం ప్రత్యేకంగా షెడ్డుల నిర్మా ణానికి చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ స భ్యుడు నర్సింహ డిమాండ్ చేశారు. నిత్యం ప్రజలు త మ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయానికి వస్తు ఉం టారని, తక్షణమే షెడ్డుల నిర్మాణానికి చర్యలు చేపట్టా లని కోరుతూ.. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్య క్రమంలో చందునాయక్, షరీఫ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను పెంచాలి

అమరచింత, మే 26 : మండల కేంద్రం నుంచి ప్ర జలు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇ బ్బందులను దృష్టిలో ఉంచుకొని అమరచింతలో ఆర్టీ సీ బస్సుల సంఖ్యను పెంచాలని తెలంగాణ వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్ష ము ఆజయ్ డి మాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాఠ శాలలు నడిచే సమయంలో ఆత్మకూర్ నుంచి మరికల్ వరకు తిరి గే ని, ఇప్పుడు ఆర్టీసీ అధికారులు కేవలం ఒక్కటే బస్సును నడు పు తున్నారని, అలాగే ఇక్కడి నుం చి గద్వాల్ జిల్లా కేంద్రానికి ఇంతకు ము ంది నాలుగు బస్సులు ఉండగా ప్రస్తుతం కేవలం రెండు బస్సులు మాత్రమే వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సుల పెంచాలని కోరారు.

వ్యక్తికి గాయాలు

అలం పూల్ చౌరస్తా, మే 26 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయా ల్ై ఘటన సోమవారం చోటుచేసుకు న్నది. స్థానికుల కథనం మేరకు గద్వాల మండలం లత్తీ పు ర గ్రామానికి చెందిన బుచ్చన్న, జమ్మన్న బైక్‌పై ఉండవల్లికి వెళ్తుండగా ఉండవల్లి స్టేజి సమీపంలో నిల్చున్న కారును ఢీ కొన్నారు. దీంతో బుచ్చన్నకి రక్త గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108లో కర్నూల్ ప్రభుత్వ దవా ఖ్నకు తరలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

ఎర్రవల్లి, మే 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఎర్రవల్లి మండల రైతులు కోరారు. సోమవారం ఎర్రవల్లి మండల కేంద్రంలో రైతులు మాట్లాడుతూ ఎర్రవల్లి మండలంలో ఎక్కువ మంది రైతులు వరి పంటను సాగు చేశారని, ప్రస్తుతం పంట కోతకు వచ్చిందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు.

ప్రతి ఆయకట్టులో పసిడి సిరులు పండాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు, మే 26: ప్రతి ఆయకట్టులో పసిడి సిరులు పండించడ మే లక్ష్యంగా ప్రభుత్వం అన్నదాతలపై, ప్రత్యేకంగా దృష్టి సారించిం దని ఎమ్మెల్యే బండల కృష్ణమో హన్‌రెడ్డి అన్నారు. జూరాల ప్రాజెక్ట్ కు స్వల్ప మొత్తంలో వరద నీ వచ్చి చేరింది. దీంతో ముందస్తుగా ఎమ్మెల్యే బండ్ల సోమవారం నెట్టెంపాడు ఎత్తిపోతల పతకం ఫేజ్-1 గుడ్డెం దొడ్డి లిఫ్ట్ నుంచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈఈ రహీముద్దీన్‌తో పంప్ మోటార్ల ఫిట్‌నెస్‌పై ఆరా తీశారు. ఎ లాంటి సాంకేతిక లోపాలు తలెత్తె ప్రమాదం లేకుండా జాగ్రత్త వ హించాలన్నారు. ప్రతి ఆయకట్టులో పసిడిసిరులు పండేలా చూస్తా మని, రెండు పంటలకు నీటిని అందిస్తామని తెలిపారు. కార్య క్రమం లో మాజీ వైస్ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హన్మంతు, మాజీ జెడ్పీ చ్మెన్ భాస్కర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ భాస్కర్, నాయకులు రామన్‌గౌడ్, కృష్ణారెడ్డి, వెంక ట్ స్వర్ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, హన్మంతురెడ్డి పాల్గొన్నారు.

నిధులు విడుదలపై హర్షం

గద్వాల, మే 26: గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం పెంపు సా ధ్య అసా ధ్యాలపై సర్వే నిర్వహించి పూర్తి స్థాయి నివేదిక ఇవ్వ డానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన క్యాంప్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా ేశంలో ఆయన మాట్లా డారు. ప్రతిసారి కర్ణాటకపై ఆధారపడకుండా మన వద్ద ఉన్న నీటిని తోడి పోసు కొని రైతులకు అవసర మైనా నీటికి ఢోకా లేకుండా చేయ డానికి గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలని ముఖ్యమం త్రి తోపాటు నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం సమ ర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్పందించిన వారు అవసరమైనా నిధులు రూ.16.20ల క్ష్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 1.5 టీఎంసీ నుంచి 15 టీఎం సీలకు పెంచితే ఎటువంటి భూ సేకరణ చే యా ల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకింద పెండింగ్‌లో ఉన్న కాల్వల పనులు పూర్తి చేసే విధంగా కలెక్టర్, ఇరి గేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, నాయ కులు జంబురామన్ గౌడ్, ఉరుకుందు పాల్గొన్నారు.

సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలి

● కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మే 26 : వనపర్తి పట్టణంలో అధునాతన పద్ధతుల్లో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్‌ను ఉప యోగంలోకి తీసు కువచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదే శించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో మార్కెటింగ్ అధి కారి స్వరణ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంక ట్ స్వర్లుతో సమావేశం నిర్వహించి మాట్లా డారు. పట్ట ణంలో అన్ని సదుపా యాలతో అధు నాతనంగా సమీకృత మార్కెట్‌ను నిర్మిం చ్ఞం జరిగిందని, ఇందులో గ్రౌండ్ ప్లోర్‌లో 32 కమర్షియల్ షాపులు, ఒక బాయక్, సూపర్ మార్కెట్ పెట్టుకోవడానికి అవకాశం కలదని, మొదటి అంతస్తులో 49 కమర్షియల్ షాపులు, ఓ బ్యాంకెట్ హాల్ పెట్టుకోవ డానికి నిర్మాణం జరి గిందని పేర్కొన్నారు. వీటితోపాటు విద్యుత్, తాగునీరు, మరు గుదొడ్లు వంటి అన్ని సదుపాయాలతో దాదాపు 80 మంది కూరగాయలు అమ్ముకోవ డానికి 6 ప్లాట్ ఫారంలు ఏర్పాటు చేశామని తెలిపారు. చికెన్, మటన్ అమ్ము కునే వారికి 13 షాపులు ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు. వీటన్నిం టికి టెండర్ ద్వారా షాపులు, బ్యాంక్, సూపర్ మార్కెట్ తది తర వ్యాపారస్తులకు కేటా యిం చి సమీకృత మార్కెట్‌ను ఉప యోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ అధికారి, మున్సి పల్ కమిషనర్‌కు ఆదేశించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్‌డీఎం సాయి పాల్గొన్నారు.

బాలసాహిత్యంలో కిరణ్‌కుమార్ కృషి అభినందనీయం

కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

పాన్‌గల్, మే 26 : పాఠశాల చిన్నారుల్లో సాహిత్యంపట్ల అభి రుచి కలిగిస్తూ బాలసాహిత్య విసృత్తికి నిరంతరం కృషి చేస్తున్న పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయుడు చింతకుంట కిరణ్‌కుమార్‌ను పద్మభూషణ్ వరప్రసాద్‌రెడ్డి శాలువా, మెమెంటో, ప్రసంసాపత్రంతో ఘనంగా సన్మానించారు. సోమ వారం హైదరా బ్ తెలంగాణ సరస్వత పరిషత్‌లో బడుల్లో బాల సా హిత్యం అనే అంశంపై తెలుగు రాష్ట్రాల బాలసాహి త్ తీత్తలతో సెమినార్ నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పద్మ భూషణ్ అవార్డు గ్రహీత, శాంతా బయో టె్ సంస్థ అధినేత వరప్ర సా డ్డి హాజరై మాట్లా డారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పెరు గతున్న ప్రస్తుత తరుణంలో పాఠశాల విద్యార్థులకు సాహిత్యం వైపు మళ్లిం చ్ఞం కత్తి మీద సాము వంటిదన్నారు. ఒక వైపు సోషల్‌మీడియా ప్రభావం మరోవైపు తరి గిపోతున్న మానవ విలువలను పెంపొందిం చ్ఞంలో బాలసాహిత్యం అవసరం ఎంతో ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకే పాఠశాల నుంచి మై డ్రీమ్, లెటెమీ పై, ప్లయింగ్ బర్డ్స్ వంటి విద్యార్థుల రచితా సంకలనాలను వెలువరిం చ్ఞం కిరణ్‌కుమార్ కృషికి నిదర్శనమన్నారు. కార్యక్ర మంలో సరస్వత పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శివారెడ్డి, చెన్నయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు డాక్టర్ మోహన్, వెంక టరమణ, అశోక్ పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

అమరచింత, మే 26 : మండల కేంద్రంలోని వ్యవసాయ అధి కారి కార్యాలయంలో రైతులకు అవసర మైన జీలుగ విత్తనాలు స బ్సిడీపై అందజేస్తున్నామని ఏవో అరవింద్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షలతో రైతులు ఇప్పటికే తమ వ్యవసాయ భూముల్లో పనులు మొదలు పెట్టారని, భూము లను సారవంతంగా ఉండేందుకు రైతులకు అవసరమైన జీలుగ వి త్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అంద జే్ఞందన్నారు. రైతులు తమ ఆధార్, పట్టాదారు పసుబుక్కు జీరాక్స్‌లను తీసుకొచ్చి సబ్సిడీపై జీలుగ విత్తనాలను పొందవచ్చునని ఆయన వెల్ల డిం చారు.

పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కొత్త కోట, మే 26 : పట్ట ణంలో పలు అభివృద్ధి పనులు తక్షణమే ప్రారం భిం చాలని సోమవారం మున్సి పల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అంద జేసినట్లు మాజీ కౌన్సిలర్ భరత్ భూషణ్ తెలిపారు. పట్ట ణంలోని 11వ వార్డులోని కొత్తూరు రోడ్డుకు, అదేవి ధ్ఞంగా మిగతా వార్డులకు నిధులు మంజూ రై ఇప్పటి వరకు పనులను ప్రారం భిం చలేదని ఆయన ఆరో పిం చారు. పట్ట ణంలోని పలు కాల నీల్లో సీసీ రోడ్లు వేయ డానికి గత బీఆ ర్ఎస్ పాలనలోనే నిధులు మంజూ రైనా కూడా అభివృద్ధి చేయక పో గా పనుల విషయంలో నీరుగారు స్తుందన్నారు. వెంటనే పనులను చేపట్టి పట్ట ణాభివృద్ధికి తోడ్ప డా లని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అంద జే్ఞారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివా స్ రెడ్డి, వెంక ట్ రెడ్డి, రాజారామ్ యాదవ్, బాలు, రాఘవేందర్ గౌడ్, తిరుపతి సాగర్, చిన్న, సురే శ్‌గౌడ్, వెంకటేశ్, యాదిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు పిల్లల భవితకు పునాది

● ఎంఈవో సురేశ్

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈవో సురేశ్

మల్దకల్, మే 26: గ్రామీణ ప్రాంతాలోని పిల్లలకు ప్రభుత్వ పా ఠశాలలు వారి భవితకు పునా ధ్ఞంగా ఉండాలని ఆ దిశగా ఉపా ధ్యా యులు విద్యార్థులను తీర్చి దిద్దే బాధ్యత తీసు కోవాలని ఎం ఈవో సురేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపా ధ్యా యులు, అంగన్‌వాడీ టీచర్లుతో ప్ర త్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు వస్తే ప్రభుత్వం ఎ లాంటి సౌకర్యాలు కల్పిస్తుందో తల్లిదండ్రులకు వివరించాలని ఉపా ధ్యా యులకు సూచించారు. అలాగే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యా యులు శ్రద్ధ తప్పక ఉంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చదివే ఆరు సంవత్సరాలోపు చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని సూచించారు. కార్య క్రమంలో సీడీపీవో హేమలత, సూపర్ వై్జర్ నాగరాణి, ఉపాధ్యా యులు జాకీర్ హుస్సేన్, బజా రన్న, లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మండలంలో దృశ్యశ్రవణ కేంద్రాలు

ఇటిక్యాల, మే 26: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉప యోగపడే దృశ్యశ్రవణ కేంద్రాలను మండల కేంద్రం ఇటిక్యాల, చాగా పురం గ్రామాలు, అలాగే ఎర్రవల్లి మండలంలో వేముల, ధ ర్మవరం గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు ఏవో రవి కుమార్ తెలిపారు. జూన్ 2వ తేదీనా టి వీటి ఏర్పాట్లు పూర్తిచేసి ప్రారం భి